aglasem.com

FOR AP CLASS 10 PREPARATION

AP SSC Model Paper 2027 Physical Science - Model Paper 2 (Telugu Medium)

EXAM	YEAR	TYPE	SUBJECT
AP Class 10	2027	Sample Paper	Physical Science

BLUE PRINT & MODEL PAPERS OF SSC PUBLIC EXAMINATIONS FOR THE ACADEMIC YEAR 2026-27
BY THE DIRECTOR OF GOVERNMENT EXAMINATIONS (SSC BOARD), A.P.

19T

SSC PUBLIC EXAMATINATIONS 2026 - 27

GENERAL SCIENCE -PAPER-I

PHYSICAL SCIENCE (MODEL PAPER - 2)

(TELUGU VERSION)

Time : 2 Hours **Max. Marks : 50**

Instructions :

1. ఈ ప్రశ్నాపత్రంలో 4 విభాగాలు మరియు 17 ప్రశ్నలు ఉండును.
2. III వ విభాగంలోని 12వ ప్రశ్నకు మాత్రమే మరియు IV విభాగం నందు గల అన్ని ప్రశ్నలకు అంతర్గ ఎంపిక కలదు.
3. 2 గంటల సమయంలో, 15 నిమిషముల సమయం ప్రశ్నాపత్రం చదువుటకై కేటాయింపబడినది.
4. అన్ని సమాధానములు మీకివ్వబడిన సమాధానపత్రంలోనే రాయవలెను.
5. అన్ని సమాధానములు స్పష్టంగాను, శుభ్రంగాను రాయవలెను.

SECTION-I

Note : 1) అన్ని ప్రశ్నలకు సమాధానములు రాయుము.
2) ప్రతీ ప్రశ్నకు 1 మార్కు. **(8 × 1 = 8 M)**

1. రాము మరియు లత కలిసి అప్పడాలు తయారు చేశారు. అప్పడాలను నిల్వ చేయడానికి లత ఒక సాధారణ డబ్బాను ఎంచుకోగా, రాము గాలి చొరబడని డబ్బాను ఎంచుకున్నాడు. ఆహారం ముక్కిపోవడం అనే అంశాన్ని దృష్టిలో ఉంచుకుని, ఎవరి ఎంపికను వారు అంగీకరించాలి?
2. ఇచ్చిన ద్రావణం ఆమ్లమో, కాదో అని ఒక విద్యార్థి పరీక్షించాలనుకుంటున్నాడు. అతనికి ఒక సురక్షితమైన మరియు సులభమైన పరీక్షను సూచించండి.
3. స్వచ్ఛ సేవా శిబిరంలో భాగంగా, పాఠశాలలోని త్రాగునీటిని సురక్షితంగా మార్చే బాధ్యతను ఒక విద్యార్థుల బృందానికి అప్పగించారు. ఇతరుల ఆరోగ్యం పట్ల వారికున్న అనుకూల భావనను ఏ చర్య ఉత్తమంగా తెలియజేస్తుంది?
   A) త్రాగునీటిని క్రిమిరహితం చేయడానికి బ్లీచింగ్ పౌడర్ కలపడం.
   B) త్రాగునీటికి బట్టల సోడా కలపడం.
   C) నీటి ట్యాంక్ దగ్గర బ్లీచింగ్ పౌడర్ ప్యాకెట్లను నిల్వ చేయడం.
   D) నీటి ట్యాంక్‌ను పోస్టర్లతో అలంకరించడం.
4. లోహ ఆక్సైడ్‌లన్నీ క్షార స్వభావాన్ని కలిగి ఉంటాయని ఒక విద్యార్థి నమ్మాడు. కానీ అల్యూమినియం ఆక్సైడ్ ఆమ్లాలు మరియు క్షారాలు రెండింటితో చర్య జరుపుతుందని గమనించిన తర్వాత, లోహ ఆక్సైడ్‌ల స్వభావం గురించి అతడు ఏ నిర్ధారణకు రావాలి?
5. C_2H_6 అణు ఫార్ములా గల ఈథేన్‌లో ..... సమయోజనీయ బంధాలు ఉంటాయి?
   A) 6 B) 7 C) 8 D) 9
6. క్రింది ప్రకటనలను గమనించండి.
   వాణి : గాలిలో కంటే వజ్రంలో కాంతి వేగం ఎక్కువ.
   రాణి : వజ్రంలో కంటే గాలిలో కాంతి వేగం ఎక్కువ.
   వీరిలో ఎవరి ప్రకటన సరైనది?

19T

7. ముందస్తు సూర్యోదయం మరియు ఆలస్యమగు సూర్యాస్తమయాన్ని వివరించే వాతావరణ దృగ్విషయం ఏది ?
8. విద్యుత్ బల్బులలో నైట్రోజన్ మరియు ఆర్గాన్ వాయువులను ఎందుకు నింపుతారు?

SECTION-II

Note : 1) అన్ని ప్రశ్నలకు సమాధానములు రాయుము.

2) ప్రతీ ప్రశ్నకు 2 మార్కులు. **(3 × 2 = 6 M)**

9. కార్బన్ యొక్క ఏవైనా రెండు రూపాంతరాలను పేర్కొనండి?
10. "కాంతి ఏ యానకంలోనైనా ఒకే వేగంతో ప్రయాణిస్తుంది." అని ఒక చర్చలో రమణ వ్యాఖ్యానించాడు. ఈ విషయంలో అతని అపోహను తొలగించడానికి సహాయపడే రెండు ప్రశ్నలను తయారు చేయండి?
11. ఒక ప్రయోగం చేస్తున్నప్పుడు, ఒక విద్యార్థి వలయంలో ఉన్న బ్యాటరీ ని మార్చకుండా వలయంలో విద్యుత్ ప్రవాహాన్ని నియంత్రించాలనుకున్నాడు. దీనికి తగిన పద్ధతిని సూచించి, మీ సమాధానాన్ని సమర్థించండి.

SECTION-III

Note : 1) అన్ని ప్రశ్నలకు సమాధానములు రాయుము.

2) ప్రతి ప్రశ్నకు 4 మార్కులు. **(3 × 4 = 12 M)**

12. కింది వాటిలో ఏదైనా ఒక పటాన్ని గీయండి:

A) కుంభాకార కటకం ముందు వస్తువును ఈ క్రింది స్థానాల్లో ఉంచినప్పుడు ప్రతిబింబం ఏర్పడే విధానాన్ని చూపే స్పష్టమైన కిరణ చిత్రాలను గీయండి:

i) $2F_1$ వద్ద ii) F_1 మరియు $2F_1$ మధ్య

B) జింక్ ముక్కలు మరియు సజల సల్ఫ్యూరిక్ ఆమ్లం మధ్య జరిగే చర్యను చూపే చక్కనైన పటాన్ని గీయండి.

13. A) పాఠశాల ప్రయోగశాలలో గాఢ ఆమ్లాన్ని విలీనం చేయడానికి, ఆమ్లానికి నీటిని కలపాలని 'గ్రూప్ A' వాదించగా, నీటికి ఆమ్లాన్ని కలపడమే సరైన పద్ధతి అని 'గ్రూప్ B' వాదించింది. ఎవరి వాదన సరైనది ఎందుకు ?

B) హైడ్రోక్లోరిక్ ఆమ్లం నీలి లిట్మస్ రంగును మారుస్తుందని అరుణ్ చెప్పాడు. ఈ వాక్యం అన్ని పరిస్థితులలోనూ సరైనదేనా? మీ సమాధానాన్ని సమర్థించండి.

14. వివేక్ ఈ క్రింది కటకాలు లేదా దర్పణాలను ఉపయోగించి మిథ్యా మరియు నిటారుగా ఉండే ప్రతిబింబాన్ని ఏర్పరచాలనుకుంటున్నాడు.

కటకం / దర్పణం	వస్తువును ఉంచాల్సిన స్థానం
పుటాకార దర్పణం	
కుంభాకార దర్పణం	
పుటాకార కటకం	
కుంభాకార కటకం	

19T

SECTION-IV

Note : 1) అన్ని ప్రశ్నలకు సమాధానములు రాయండి.

2) ప్రతి ప్రశ్నకు 8 మార్కులు.

3) ప్రతి ప్రశ్నకు అంతర్గత ఎంపిక కలదు. **(3 × 8 = 24 M)**

15. A) సుమ దూరంగా ఉన్న వస్తువులను స్పష్టంగా చూడగలదు కానీ దగ్గరగా ఉన్న వస్తువులను స్పష్టంగా చూడలేదు. ఆమె ఏ దృష్టి లోపంతో బాధపడుతోంది? ఈ లోపాన్ని ఎలా సవరించవచ్చు? తగిన పటసహాయంతో వివరించండి?

(లేదా)

B) $R_s = R_1 + R_2 + R_3$ సమీకరణాన్ని ఉత్పాదించండి.

16. A) నాలుగు రకాల రసాయన చర్యలలో ప్రతీదానిని ఒక ఉదాహరణతో వివరించండి.

(లేదా)

B) సబ్బు శుభ్రపరిచే విధానాన్ని వివరించండి.

17. A) అయస్కాంత క్షేత్రంలో ఉంచబడిన విద్యుత్ వాహక తీగ పై బలం పనిచేస్తుందని చూపడానికి ఒక కృత్యాన్ని రాయండి.

(లేదా)

B) లోహాలు ఉత్తమ ఉష్ణ వాహకాలు అని నిరూపించడానికి ఒక కృత్యాన్ని రాయండి.